క్లుప్తంగా

యువత చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న యువత

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో ఫిట్స్‌తో మృతి చెందిన శ్యామిలేటి మల్సూర్ కుటుంబానికి స్థానిక యువత అండగా నిలబడింది. ఈ మేరకు గ్రామానికి చెందిన యువకులు సోమవారం రూ.21,600 నగదును అందించారు. యూత్ సభ్యులు ఉదయ్, రాజగోపాల్, నరేష్, రామకృష్ణ, గోపి, గణేష్, ఉమర్, శరత్, లింగరాజు, సతీష్, రాజా, నాగరాజు, కళ్యాణ్ పాల్గొన్నారు.

రేపు ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో 'ఉగాది'

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం ఉగాది వేడుకలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, డాక్టర్ రామారావు, కానుగుల రాధాకృష్ణ, నువ్వుల సురేష్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, మానవతా ధార్మిక సంస్థ తరఫున ఖమ్మం జోనల్ స్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర ఈ నెల 23న ఖమ్మంలోని గాంధీచౌక్‌కు చేరుకుంటుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన ఆవాజ్ ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడగా ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ క్రేజరు ఉల్లా, షేక్ రెహమాన్, అక్బర్, అత్తర్, మీరా, ఇమామ్, సత్తార్, అబ్బు, ఫ్రీడం కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: ఈ నెల 24న తిరుమలాయపాలెం మండల కేంద్రానికి వస్తున్న సీపీఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు సురేష్, దాసరి మహేందర్, వేగినాటి వెంకట్రావు, రేపాకుల వెంకన్న, పోట్ల వాసయ్య, కోటయ్య పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలని వినతి

ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్, అన్‌స్కిల్డ్ పథకాల కింద శిక్షణ తీసుకున్న తమకు రుణాలను అందజేసి స్వయం ఉపాధి పొందేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఏలూరి శ్రీనివాసరావును నిరుద్యోగులు కోరారు. సోమవారం ఏలూరి శ్రీనివాసరావును కలిసిన నిరుద్యోగులు 2021 ఏడాదిలో తాము కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందామని, ఇప్పటి వరకు ఎస్సీ కార్పొరేషన్ నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కోరారు.

ప్రహరీకి శంకుస్థాపన

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు ఎంపీపీ బోడ మంగీలాల్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ రాజేశ్వరి, సర్పంచ్ గంటా నిర్మల, ఎంపీటీసీ అంబేడ్కర్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 26న టీటీడీసీ భవన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను జెడ్పీలోని మీటింగ్ హాల్‌లో సోమవారం ఆవిష్కరించారు. సంఘం వ్యవస్థాపకుడు రవికుమార్, హజ్‌కమిటీ సభ్యులు షేక్ మగ్బూల్, బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వంచ రామారావు, వీరభద్రం, సుగుణరావు, కిషన్‌నాయక్, నెహ్రూ, రామ్మూర్తి, సోము వీర్రాజు, డేవిడ్, శ్రీనివాస్, రమేష్, చరణ్ మోజెస్, క్రిష్టఫర్ పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య మరింత పెంచాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బందితో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పంచాయతీలో బ్యాగ్ ఫిల్లింగ్‌లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, అవెన్యూ ప్లాంటేషన్‌పై శ్రద్ధ చూపాలన్నారు. మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఈజీఎస్ ఏపీఓ సునీత, ఈసీ శేషగిరిరావు, అధికారులు పాల్గొన్నారు.

రేగులచలకలో గ్రామసభ

రఘునాథపాలెం: వందశాతం ఆరోగ్య పరిరక్షణ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రేగులచలక సర్పంచ్ రామారావు అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో మాట్లాడారు. ఉపసర్పంచ్ నున్నా వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి సంగీత పాల్గొన్నారు

పక్కాగా ఫిర్యాదుల వివరాలు

- కేఎంసీ గ్రీవెన్స్‌లో ప్రతీ ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు
- దరఖాస్తు పోయిందనే సమాధానాలకు ఇక చెల్లు
- వారంలోగా పరిష్కరించాలంటున్న మేయర్, కమిషనర్



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: ఒకే సమస్యతో బాధితులు పదేపదే ఖమ్మం మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కావడం లేదనే ఆవేదన వారి నుంచి వస్తోంది. సమస్యపై ఫిర్యాదు ఇవ్వడం.. వారాలు గడిచినా పరిష్కారం కాక మళ్లీ కేఎంసీకి రావాల్సి వస్తుండడంతో మండిపడుతున్నారు. గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు నిర్లక్ష్యంగా పక్కన వేస్తుండడంతో వాటి జాడ ఉండడం లేదని, ఫిర్యాదుదారులు కొద్దిరోజుల తర్వాత వస్తే దరఖాస్తు పోయినందున మళ్లీ అడగడం ఆనవాయితీగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు తీసుకునే సమయాన నమోదు చేసేందుకు సిబ్బందిని నియమించారు. ఇప్పటివరకు సిబ్బంది ఫిర్యాదు దరఖాస్తులకు సీరియల్ నంబర్ కేటాయిస్తూ, ఆ నంబర్ ఆధారంగా ఒక కాగితంపై వివరాలను నమోదు చేసుకునే వారు. కానీ ఈ సోమవారం నుంచి ఆన్‌లైన్‌లోనే సీరియల్ ప్రకారం ఫిర్యాదు వివరాలను నమోదు చేయడం మొదలుపెట్టారు.

జాబితా ప్రకారం

గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను అధికారులు తీసుకుని పరిశీలించి ఎప్పటిలోగా పరిష్కారమవుతాయో ఫిర్యాదుదారులకు వివరిస్తారు. కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజలు నేరుగా గ్రీవెన్స్‌లో పాల్గొన్న సమయాల్లో వచ్చిన దరఖాస్తులను తీసుకొని అధికారులను సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తుంటారు. అయితే గ్రీవెన్స్‌కు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను అధికారులు పరిశీలించిన తర్వాత కమిషనర్, మేయర్ సంతకాలతో ఇన్‌వార్డ్‌కు పంపిస్తారు. ఈ సమయాన దరఖాస్తులు ఎక్కడికీ పోకుండా వివరాల నమోదు కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్‌లో దరఖాస్తులకు నంబర్లు కేటాయించి ఇన్‌వార్డ్‌కు పంపిస్తారు. ఈ క్రమంలో దరఖాస్తు మిస్ అయితే నమోదు కేంద్రంలో పరిశీలిస్తే.. గుర్తించడం సులువవుతుంది. కాగా, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండడంతో సమాచారం ఎప్పుడైనా లభిస్తుందని, పరిష్కారం తప్పక లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

78 ఫిర్యాదులు..

కేఎంసీలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 78 ఫిర్యాదులు అందాయని కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. ఫిర్యాదులు, వినతులు స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పన్నులకు సంబంధించిన సమస్యలపై అధికంగా దరఖాస్తులు వస్తున్నందున వెంటనే పరిష్కరించి, 100 శాతం పన్నులు వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్ఓ జి.శ్రీనివాస్, ఆర్ఐలు కె.శ్రీనివాస్, లోకేష్‌కుమార్, ఈఈ కృష్ణలాల్, డీఈలు రంగారావు, నవ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

పే స్కేల్ ఉత్తర్వులపై హర్షం



ఖమ్మంమయూరిసెంటర్: డీఆర్డీఓ విద్యాచందనకు కృతజ్ఞతలు తెలుపుతున్న సెర్ప్ ఉద్యోగులు

ఖమ్మంమయూరిసెంటర్: సెర్ప్ ఉద్యోగులకు పే స్కేలు వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డీఆర్‌డీఓ ఎం.విద్యాచందనలను వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జయశ్రీ, రేవతి, కొండపురెడ్డి నరేందర్‌రెడ్డి, కంద్రాతి వెంకటేశ్వర్లు, చిన్ని వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేస్తూ జీఓ విడుదల చేపడంపై తిరుమలాయపాలెం ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఉద్యోగులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ మంగీలాల్ మాట్లాడగా ఏపీఎం అలివేలు మంగమ్మ, సీసీలు బండ్ల నాగేశ్వరరావు, రవి, వెంకన్న, సావిత్రి, అనిత, రేణుక తదితరులు పాల్గొని స్వీట్లు పంచుకున్నారు.

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి ఐకేపీ కార్యాలయంలో సెర్ప్ ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఏపీఎం సురేంద్రబాబు, సీసీలు కట్టికోల వీరభద్రం, ఇనుపనూరి ప్రసాద్, పెరుగు మల్లయ్య, పంబా శ్రీను, బాణోతు దేవ్‌సింగ్, నలగాటి వీరయ్య, కాశీమల్ల సరోజిని, అకౌంటెంట్ కౌసల్య, ఆపరేటర్ వంశీ పాల్గొన్నారు.

పునీత జోజప్ప పండుగ



పవిత్ర జలాలను చల్లుతున్న విజయ్‌కుమార్

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న సెయింట్ జోసెఫ్ కో కథెడ్రల్ రోమన్ కాథోలిక్ చర్చిలో సోమవారం పునీత జోజప్ప పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం మేత్రాణులు బిషప్ రాయరాల విజయ్‌కుమార్ దివ్య పూజా బలిని సమర్పించారు. సంస్థలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ముగ్గురు గురువులు రెవరెండ్ ఫాదర్లు కొర్లపాటి జోజి, గుండా జాన్వేస్, నరిశెట్టి గోవా శౌరయ్యలను ఘనంగా సత్కరించారు. విచారణ గురువు తాళ్ల లాజరు అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షుడు సింగల మరియదాస్, నారమళ్ల భాస్కర్, కార్యదర్శి నాగండ్ల మురళి, కోశాధికారి నరేష్, సలహాదారులు భట్టు జోసెఫ్, గుండా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు స్వాధీనం చేసుకోండి

నేలకొండపల్లి: మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, డొంకలను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ రాయపూడి నవీన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించగా పలువురు మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ప్రభుత్వ స్థలం, డొంకను ఆక్రమించుకున్న వారి నుంచి స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేయాలని సొసైటీ డైరెక్టర్ మైశా శంకర్ డిమాండ్ చేశారు. కాగా, రైతు వేదికలను బీఆర్ఎస్ కార్యాలయంగా వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇఫ్టూ నాయకుడు పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ ఇప్పటికే దాదాపు 2వేల గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించామని, మిగతా స్థలాలు కూడా స్వాధీనం చేసుకుంటామన్నారు. ఎంపీటీసీ బొందయ్య, ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, కార్యదర్శి దేవేందర్, గూడవల్లి రాంబ్రహ్మం, మన్నె కృష్ణారావు, ఆదాం, నరేష్, పి.శ్రీనివాస్, కె.రవి, ముక్కంటి, వెంకయ్య, మారిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి



ఖమ్మం మామిళ్లగూడెం: నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మంరూరల్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ నంద్యాల రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని సాయిగణేష్‌నగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీ వెనుక ఉన్న వారందరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. రాము నాయక్, పి.సైదులు, ఎండపల్లి వెంకయ్య, వాలూరి సత్యనారాయణ, రూప్లానాయక్, బి.యాలాద్రి, ఏ.కృష్ణ, సైదిబాబు, భాను, ఏ.వెంకట్, ఉపేందర్, ఎం.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: టీఎస్పీ ఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్వీనర్ గుంటేటి వీరభద్రం, మస్తాన్, సోమరాజు, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ నాయక్, దాసరి శ్రీనివాస్, వినోద్‌నాయక్, దిలిప్‌కుమార్, స్వాతి, అన్నపూర్ణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై కేటీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మం ధర్నాచౌక్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ... 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. గెంటెల విద్యాసాగర్, డాక్టర్ శీలం పాపారావు, సుగుణ, దేవకి వాసుదేవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్, మందా సరస్వతి, జిల్లా అధికార ప్రతినిధి వట్టికొండ ఉషారాణి, మార్తి వీరభద్రప్రసాద్, అంజయ్య, చంద్రశేఖర్, వీరభద్రం, రాజేష్‌గుప్త, లక్ష్మీనారాయణగుప్త పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని రజబ్‌అలీ నగర్‌లో సోమవారం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ ఖమ్మం పార్లమెంట్ పరిశీలకుడు కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటింటికీ సభ్యత్వ నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ టీడీపీకి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య, వడ్డం విజయ్, ఎర్నం జేమ్స్, కటిక నారాయణ, పాలెపు సత్యనారాయణ, బానోత్ కొండలు, బోడ శివ పాల్గొన్నారు.

'రెజొనెన్స్' విద్యార్థిని ప్రతిభ



సౌమ్యశ్రీని అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీధర్‌రావు

ఖమ్మం సహకారనగర్: ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్స్(అసోసియేటెడ్ విత్ తెఫ్) రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ విద్యార్థిని సౌమ్యశ్రీ ప్రథమ బహుమతి సాధించింది. ఈ మేరకు పాఠశాల డైరెక్టర్లు సోమవారం కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు సౌమ్యశ్రీని అభినందించారు.

24న కలెక్టరేట్ వద్ద నిరసన

నేలకొండపల్లి/కూసుమంచి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24 కలెక్టరేట్ వద్ద చేపట్టే నిరసనను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా నాయకులు టి.వెంగళరావు కోరారు. నేలకొండపల్లిలో సోమవారం ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విడుదల తదితర డిమాండ్లతో నిరసన చేపట్టనున్నామని తెలిపారు. అలాగే, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కూసుమంచిలో మాట్లాడుతూ నిరసనను విజయవంతం చేయాలని కోరగా, మల్లయ్య, రాంకోటి, దేవేందర్, భాస్కర్, బాబురావు, శంకర్, శ్రీనివాస్, సౌభాగ్యం, అనిత పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల కేటాయింపు

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 13 మంది వైద్య విద్యార్థులను కేటాయించారు. ఖమ్మం మమత మెడికల్ కళాశాల పీజీ విద్యార్థులు అప్రెంటీస్‌లో భాగంగా మూడు నెలల పాటు పెద్దాస్పత్రిలో సేవలు అందించనున్నారు.

సీసీ కెమెరాలతో మేలు

కూసుమంచి: నేరాల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని కూసుమంచి సీఐ కంది జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లోక్యాతండా, కోక్యాతండా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తుల్లో అవగాహన కల్పించారు. ప్రతీ గ్రామంలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి జావేద్‌పాషా

ఖమ్మంలీగల్: నిత్యం రాష్ట్రంలోని ఏదో ఒక గురుకుల పాఠశాలలో భోజనానికి సంబంధించి ఏదో ఒక అంశం వెలుగులోకి వస్తున్నందున ఈ విషయమై వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ భాషా సూచించారు. రఘునాథపాలెం మండలం కోయచెలకలో నిర్వహిస్తున్న జ్యోతిరావు పూలే, చెరువు మాదారం, లంకపల్లి గురుకుల హాస్టల్స్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల భోజన విరామ సమయంలో గురుకులాలకు వెళ్లిన న్యాయమూర్తి ఆహార పదార్థాల నాణ్యతను, వంటశాల, డైనింగ్‌హాళ్లను పరిశుభ్రతను పరిశీలించి సూచనలు చేశారు. భోజనశాలలో ఈగలు వాలకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం ఇచ్చే విషయంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న రవికుమార్

తిరుమలాయపాలెం: తపాలా శాఖలో అందుబాటులో ఉన్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని దమ్మాయిగూడెంలో నిర్వహించిన తపాలా బీమా అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. తపాలాశాఖలో రెండు జీవిత బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. పీఎల్ఐ ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, డిగ్రీ చదువుకున్న వారు పథకంలో చేరవచ్చని, రూరల్ ప్రాంతాల ప్రజలకు ఆర్‌పీఎల్ఐ బీమా పథకం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వామి తలంబ్రాలను పొందే సదుపాయం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ అధికారి కోటేశ్వర్, శేఖర్, శంకర్ తిరుమలాయపాలెం, పిండిప్రోలు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపనకే పరిమితమైన 'డబుల్' ఇళ్లు

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం ఆరేళ్ల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వమని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. మండలం లోని ఆచార్లగూడెంలో సోమవారం యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. ఎంపీటీసీ రేగూరి వాసవి, నాగరాజు, హనుమంతరావు, సైదారెడ్డి, సైదులు, నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, సుదర్శన్, రవి, ఉపేంద్రచారి, వీరబాబు, సంతోష్, హరి, విజయ్, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, వీరబాబు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీలో అగ్రి ఇంటర్న్‌షిప్



మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో స్వేచ్ఛ తెలంగాణ ఫౌండేషన్ సహకారంతో పది రోజుల పాటు నిర్వహించే అగ్రి ఇంటర్న్‌షిప్ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. ఇంటర్న్‌షిప్ ద్వారా వారికి సరైన పంటల ఎంపిక, పంటల నాణ్యత పరిశీలన, పురుగు మందుల వాడకంతో నష్టాలు, మెరుగైన మద్దతు ధర లభించేలా రైతులను ప్రోత్సహించాల్సిన విధానంపై శిక్షణ అందుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తాము ఇంటర్న్‌షిప్ ఏర్పాటుచేశామని చెప్పారు. అకడమిక్ డైరెక్టర్లు డాక్టర్ ఏవీవీ.శివప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి.సుభాష్‌చందర్, డాక్టర్ జె.రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంచాంగ పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి పురోహిత సంఘం ఆధ్వర్యాన శ్రీఉష కన్వెన్షన్ హాల్, శ్రీశ్రీ హోటల్ యజమాని ఈశ్వరప్రగడ హరిబాబు, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యంతో పాటు పలువురి సహకారంతో శోభకృత్ నామ సంవత్సర పంచాగాన్ని రూపొందించారు. ఈ పుస్తకాలను ఖమ్మంలోని గాయత్రి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు సబ్బావధాని, యడవల్లి సత్యనారాయణ, ఐతపు వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా అధ్యక్షుడు మార్తి వీరభద్ర ప్రసాద్, కార్యదర్శి అవధానుల కృష్ణ, కోశాధికారి దిలీప్, దూపదీప నివేదన రాష్ట్ర కార్యదర్శి అన్నవజ్జల ప్రసాద్‌తో పాటు సరస్వతి, భట్ల శ్రీధర్, సన్నిధానం జగన్నాథ శర్మ, ఆమంచి సురేష్, మహాదేవ్ భాస్కర్, సరస్వతి కుమార్ పాల్గొన్నారు.

పెరుగుతున్న ఆర్థిక అసమానతలు



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

కూసుమంచి: ఈనెల 25నుంచి మంచిర్యాల జిల్లాలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం కూసుమంచిలో సభల పోస్టర్లను ఆవిష్కరించారు. దేశంలో అధికార మార్పిడి జరిగి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఆర్థిక అసమానతలు పెరిగిపోతునే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌కె.సుబాన్, మహంకాళి ఉపేందర్, దాట్ల వీరస్వామి, పోకల వెంకన్న, గోపి, రవి, బ్రహ్మాచారి, రామ్మూర్తి, రాములు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

తిరుమలాయపాలెం: దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీపై ఇచ్చే ఉచిత బస్‌పాస్‌లను సోమవారం తిరుమలాయపాలెం ఐకేపీ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా 90 మందికి బస్‌పాస్‌లు అందజేశారు. ఎంపీపీ మంగీలాల్ అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి కోటమైసమ్మతల్లి జాతర

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని కొత్తలింగాల గ్రామంలో కొలువుదీరిన శ్రీకోటమైసమ్మతల్లి జాతరను మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈఓ నల్లమోతు శేషగిరిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతీ ఏడాది జాతరను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు.

అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నిక

కూసుమంచి: అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుజ్జ అనిల్, పోటు శ్రీధర్ సమక్షంలో కమిటీ అధ్యక్షుడిగా ఎల్లబోయిన సుమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా వడ్డా బాలకృష్ణ, కార్యదర్శిగా కందుల ఎల్లయ్య, ఈసీ మెంబర్లుగా మిట్టపల్లి లక్ష్మయ్య, వెంకన్న, రావుల శ్రీనివాస్, లీగల్‌సెల్ అడ్వైజర్‌గా దారా సుధాకర్‌ను ఎన్నుకున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



రఘునాథపాలెం: దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: అకాలవర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండలంలోని చింతగుర్తిలో దెబ్బతిన్న పంటలను సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాయకులు ఎస్.కే.మదార్ సాహెబ్, లింగనబోయిన నాగేశ్వరరావు, లింగన్నబోయిన రామయ్య, లింగన్నబోయిన రామ్మూర్తి, గోపగాని వెంకన్న, గోపగాని ముత్యలింగం పాల్గొన్నారు

నేలకొండపల్లి: అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కమిటీ కార్యదర్శి సీవై.పుల్లయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎకరానికి రూ.25 వేలు అందించాలని కోరారు.

ఖమ్మంరూరల్: పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షానికి తడిసిన మిర్చి పంటను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ టి.సుమకు వినతిపత్రం అందజేశారు. ఎస్.కృష్ణ, రామయ్య, మోహన్‌రావు, సంగయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, భూక్యా చందర్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు